ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

భూపాలపల్లి రూరల్/ చిట్యాల/ రేగొండ, సెప్టెంబర్ 5 : ఆడబిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి పథకం నిలుస్తున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, చిట్యాల రైతు వేదిక, రేగొండలో లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. భూపాలపల్లి మండలానికి చెందిన 62 మందికి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన 48 మందికి, గోరుకొత్తపల్లి, రేగొండ మండలాలకు చెందిన 81 మందికి పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో ప్రయోజనకరమైన ఈ పథకం నేరుగా లబ్ధిదారులకే అందుతున్నదన్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు భారం తగ్గిందని గుర్తుచేశారు. రూ.165 కోట్లతో బుద్దారం నుంచి కోటంచ వరకు బీటీ రోడ్డు, రూ.12.60 కోట్లతో లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమాల్లో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మొహినుద్దీన్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కృష్ణ, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య, రేగొండ తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో రామ్‌ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్‌రావు, నాయకులు ప్రభాకర్, భిక్షపతి, రవి, తిరుపతి, సదయ్య, భూపాలపల్లి పట్టణ, రూరల్ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయానికి సిబ్బంది కేటాయింపు

సబ్ కలెక్టర్‌కు బొకే ఇస్తున్న తహసీల్దార్

కాటారం, సెప్టెంబర్ 5 : కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తించడానికి రెవెన్యూ శాఖ నుంచి 15 మంది అధికారులు, సిబ్బందిని కేటాయిస్తూ కలెక్టర్ రాహుల్‌శర్మ ఉత్తర్వులు జారీ చేయగా ఒక్కరు మినహా అందరూ గురువారం జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. జిల్లాలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు వివిధ మండలాలకు చెందిన అధికారులు, సిబ్బందిని డిప్యూటేషన్ చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయ డీఏవోగా నాయబ్ తహసీల్దార్ బ్రహ్మేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్లుగా ఉదయకిరణ్, అంకూస్, ఇన్‌చార్జి డిప్యూటీ ఎస్‌వోగా శివకృష్ణ, జూనియర్ అసిస్టెంట్లుగా రాజయ్య, పూర్ణచందర్, మహేష్, టైపిస్ట్‌గా సందీప్, రికార్డ్ అసిస్టెంట్లుగా షబానా బేగం, నాగరాజు, ఆఫీస్ సబార్డినేట్లుగా సయ్యద్ ఆషు, గడ్డం శ్రీనివాస్, బోడ నరేశ్, వెంకటి, డ్రైవర్‌గా శంకర్‌రావును నియమించగా వారంతా విధుల్లో చేరారు. అలాగే కాటారం సబ్ కలెక్టర్‌గా ఇటీవల నియమితులై గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన మయాంక్ సింగ్‌ను కాటారం తహసీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, కార్యదర్శి ఎంఏ రజాక్, మహదేవపూర్ డీటీ కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. బొకేలు అందించి స్వాగతం పలికారు.

గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 5 : గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. గురువారం ఆయన భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు. గణపురం మండలం బస్వరాజుపల్లి సమీపంలో గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు గణపురం ఎస్సై అశోక్ రవినగర్ గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఆటోలో అనుమానాస్పదంగా కనిపించగా డ్రైవర్ సీటు కింద తనిఖీ చేయగా సుమారు రెండు కిలోల గంజాయి కనిపించిందన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా బస్వరాజుపల్లి గ్రామానికి చెందిన దాసరి రాములు, మిట్టపల్లి నిశాంత్‌గా తేలిందని చెప్పారు. కొద్ది రోజులుగా ఒడిశాలోని మల్కనగిరి జిల్లాలో కొండపరివాహక ప్రాంతంలో రమేశ్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి భూపాలపల్లి, గణపురం మండలాల్లో అమ్ముతున్నారన్నారు. గంజాయి, ఆటో సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ఉత్తమ విధులు నిర్వర్తించిన చిట్యాల సీఐ మల్లేశ్, గణపురం ఎస్సై అశోక్, సిబ్బంది రాజు, నేతాజీ, శ్రీనివాసులు, యాకేశ్‌ను డీఎస్పీ అభినందించారు.

'రైతులకు నష్టపరిహారం చెల్లించాలి'

గోవిందరావుపేట, సెప్టెంబర్ 5 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో వర్షాల వల్ల నీట మునిగిన పంట పొలాలను గురువారం పరిశీలించారు. ఆదిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని దయ్యాలవాగు, గుండ్లవాగు, చల్ల ఒర్రె, పెద్ద ఒర్రె సమీపంలోని పంట పొలాలు నీట మునిగాయని తెలిపారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, గొంది రాజేశ్, నాయకులు సోమ మల్లారెడ్డి, కడారి నాగరాజు, పోశాలు, మురళీ, అరుణ్, జీవన్, అరవింద్, శ్రీను, శివాజీతోపాటు పలువురు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

కూలిన ఇంటిని పరిశీలించిన అధికారులు

ములుగురూరల్, సెప్టెంబర్ 5 : ములుగు జిల్లా కేంద్రంలో వర్షానికి కూలిన ముప్పిడోజు శంకరాచారి ఇంటిని గురువారం రెవెన్యూశాఖ ఆర్ఐ విజేందర్, జూనియర్ అసిస్టెంట్ మహేశ్ పరిశీలించారు. ఆర్ఐ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతంలో ఉండాలన్నారు. కూలిన ఇంటి వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

'బెడ్ల కొరత లేదు'

ములుగురూరల్, సెప్టెంబర్ 5 : ములుగు ప్రభుత్వ దవాఖానలో అదనపు బెడ్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం బెడ్ల కొరత లేదని దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, మంత్రి ఆదేశాలతో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అదనపు బెడ్లను ఏర్పాటు చేశామని అన్నారు.

భూపాలపల్లి రూరల్ : ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జీఎస్ఆర్, కలెక్టర్ రాహుల్‌శర్మ

ములుగు రూరల్ : కలెక్టర్ టీఎస్ దివాకరతో ఉత్తమ ఉపాధ్యాయులు

గురువులకు వందనం

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో టీచర్స్ డే వేడుకలు
- హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే, కలెక్టర్లు
- ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల అందజేత

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. పలు పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సం నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. భూపాలపల్లి కలెక్టరేట్‌లో డీఈవో రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి హాజరై రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎంపికైన 37మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని తెలిపారు. తనకు విద్యార్థి దశ నుంచే ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండేదని, గురువు కిష్టయ్య నువ్వు మంచి రాజకీయ నాయకుడు కావాలని ఆకాంక్షించారని చెప్పారు. ఆయన చెప్పిన మాట నేడు నాకు బాట అయిందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, తన తల్లిదండ్రులు ఇద్దరూ గురువులే అన్నారు. ములుగు కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 15 మంది ఉపాధ్యాయులకు అవార్డులను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తన విద్యాభ్యాసంలో ఉపాధ్యాయులతో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరించారు. తాను చదువుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించానని తెలిపారు. కార్యక్రమంలో ములుగు డీఈవో పాణిని, ఎంఈవో, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా సన్మానించారు.

బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

బ్యాంకు ఎదుట రైతు సంఘం ధర్నా

ములుగురూరల్, సెప్టెంబర్ 5 : ములుగు జిల్లా కేంద్రంలోని కెనరా బ్యాంకు ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ అమ్జద్‌పాషా మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రైతులకు పహాణీల ఆధారంగా రుణమాఫీ చేయాలని అన్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సమ్మయ్య, పరంసింగ్, సాంబునాయక్, వెంకటరెడ్డి, రమేశ్, మహేందర్, లక్ష్మీనారాయణ, రాజు, నర్సయ్య, కొమురయ్య ఉన్నారు.

పునరావాస కేంద్రంలో శిథిల గృహాలకు చెందిన ప్రజలు

పునరావాస కేంద్రాలకు తరలిన 66మంది

మంగపేట, సెప్టెంబర్ 5 : మండలంలోని చుంచుపల్లికి చెందిన 27మంది, నర్సింహాసాగర్‌కు చెందిన 39మందిని గురువారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించినట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు. కలెక్టర్ సూచనల మేరకు వారికి అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు ఈ పునరావాస కేంద్రాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

ఏటూరునాగారం, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 1991-92 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు క్రీడా సామగ్రిని గురువారం అందజేశారు. రెండేసి చొప్పున క్యారమ్ బోర్డులు, వాలీబాల్స్, క్రికెటు కిట్లను అందచేశారు. ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించారు. హెచ్ఎం సాంబశివ రావు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సాయిని మహేశ్వర్, పర్వతాల భిక్షపతి, బోడ సారయ్య, సాయిని వాణి పాల్గొన్నారు.

ఎపిడమిక్ టీం విద్యాలయాల సందర్శన

కాటారం, సెప్టెంబర్ 5 : మండలంలోని పలు విద్యాలయాలను జిల్లా ఎపిడమిక్ బృందం సందర్శించింది. ఎపిడమిక్ టీం ఇన్‌చార్జి రమేశ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మానికతో పాటు వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర, బాలికల గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎస్సీ వసతిగృహం, మేడిపల్లి ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యాలయాల్లో దోమల నివారణ కోసం మందును పిచికారీ చేయించారు. దామెరకుంటలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సబ్ యూనిట్ అధికారి పరమేశ్వర్, డాక్టర్ తిరుపతిరెడ్డి, సీహెచ్‌వో నిర్మల, సిబ్బంది రాజు, సమ్మయ్య, గోపికృష్ణ, సుధీర్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

బీఆర్ఎస్ కార్యకర్త డేవిడ్‌ను పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం, సెప్టెంబర్ 5 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గురువారం పర్యటించారు. వీరాపూర్, విలాసాగర్, గంగపురి గ్రామాలకు చెందిన గుంటి చిన్నమల్లయ్య, వెంకటేశ్వర్‌రావు, గోనె పద్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విలాసాగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త పప్పుల డేవిడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ రాష్ట్ర నేత జక్కు రాకేశ్, మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు బాసాని రవి, తైనేని సతీశ్, నరివెద్ది శ్రీనివాస్, రాజు, మధూకర్, శంకర్, మహేష్, నరేందర్ పాల్గొన్నారు.

రహదారిపై కూలిన చెట్ల తొలగింపు

గోవిందరావుపేట : చెట్లను తొలగిస్తున్న ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట/వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 5 : ఇటీవల కురిసిన వర్షాలతో నెలకొరిగిన చెట్లను పస్రా ఎస్సై కమలాకర్, వెంకటాపురం(నూగూరు) సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో తొలగించారు. గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతోపాటు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గోవిందరావుపేట మండలం ప్రాజెక్టు నగర్ గ్రామ శివారులో, భద్రాచలం-వెంకటాపురం వెళ్లే సూరవీడు ప్రధాన రహదారిపై చెట్లు నేలకొరిగాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తడంతో పోలీసులు జేసీబీ సహాయంతో చెట్లను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అనంతరం ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రేపటి నుంచి ప్రారంభమయ్యే గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ పిలుపునిచ్చారు. పీఎస్‌లో గురువారం పలు గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూసుకోవాలని సూచించారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థిని మృతి

ప్రవళిక(ఫైల్)

కాటారం, సెప్టెంబర్ 5 : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధి డుబ్బులపల్లి గ్రామానికి చెందిన బోగిరి ప్రవళిక (18) మృతి చెందినట్లు ఎస్సై అభినవ్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోగిరి రాజమొగిళి కూతురు ప్రవళిక భూపాలపల్లిలోని ఓ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. ఏడాదిగా కడుపునొప్పితో బాధపడుతుండగా స్థానికంగా వైద్యం చేయించారు. తాత్కాలికంగా నొప్పి తగ్గి మళ్లీ పెరగడంతో ఆర్ఎంపీలు మెరుగైన చికిత్స కోసం దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. ఆర్థిక స్థోమత సరిపోక మెడికల్ షాపులో టాబ్లెట్లు తెప్పించి వాడేవారు. ఈ క్రమంలో ఇటీవల కడుపునొప్పి తీవ్రం కావడంతో గత నెల 29న పురుగుల మందు తాగింది. గమనించిన బంధువులు తల్లిదండ్రులకు చెప్పడంతో వారు 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తీసుకెళ్లారు.

వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతురాలి తండ్రి రాజమొగిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలని ధర్నా

ఏటూరునాగారం : ధర్నా చేస్తున్న బీజేపీ శ్రేణులు

ములుగురూరల్/ఏటూరునాగారం, సెప్టెంబర్ 5 : అసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసీ గోండ్ మహిళపై లైంగికదాడికి పాల్పడిన ముస్లిం మైనార్టీ వ్యక్తి మఖ్దూమ్‌ను వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం సమక్షంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో, ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదివాసీ గిరిజన మహిళలపై నిత్యం దాడులు జరుగుతున్నాయని, వారికి రక్షణ కరువైందన్నారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారని వారు తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలం సర్వే

కాటారం, సెప్టెంబర్ 5: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని గురువారం జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సర్వే చేపట్టారు. ఏఎంసీ స్థలం 12 ఎకరాల 9 గుంటలకుగాను కొంత కబ్జాకు గురైందని, సర్వే చేసి హద్దులు చూపాలని కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మార్కెట్ అధికారులు సైతం తమ స్థలాన్ని సర్వే చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ దేవరాజ్, డీఐ గణేశ్‌జాదవ్ నేతృత్వంలో సర్వేయర్లు వినయ్, సురేశ్, సుదర్శన్ సర్వే చేపట్టారు.

హద్దుల పాయింట్లు గుర్తించడంతో మూడువైపులా కొంత భూమి అన్యాక్రాంతమైనట్లు తేలిందని అధికారులు తెలిపారు. రెండురోజుల్లో సర్వేకు సంబంధించిన మ్యాపులు, హద్దుల పాయింట్లతో కూడిన పూర్తి వివరాలు అందిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి లా షరీఫ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ములుగురూరల్, సెప్టెంబర్ 5 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశావర్కర్లు గురువారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్యకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశవర్కర్లను పర్మినెంట్ చేసి కనీస వేతన రూ. 26వేలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి, ఆశలు సంధ్య, మాధవి, వాణి, సౌజన్య, అన్నపూర్ణ, శోభ, సుమలత, వినోద, సుజాత, కావ్యశ్రీ, జ్యోతి, సరోజన, శ్రీమతి, కవిత, ఇందిర, వసంత, సుధ పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం భూ సేకరణ త్వరగా పూర్తి చేయండి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 5 : చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రాజెక్టు భూ సేకరణ ప్రక్రియ, అటవీ రెవెన్యూ భూముల రీ కన్సలైటేషన్, తదితర అంశాలపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ, ఇరిగేషన్ భూముల సమస్య పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి బీర సాగర్ నుంచి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలన్నారు. రెండో దశ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల కోసం పీసీసీఎఫ్‌కు ఇరిగేషన్ ఎస్ఈ ద్వారా ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల్లోని 45,280 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. 14 చెరువులు ద్వారా 63 గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. అనంతరం అటవీ, రెవెన్యూ భూముల వివరాలను మండలాల వారీగా సర్వే నంబర్స్ ప్రకారం అటవీశాఖ అధికారి సమీక్షించారు. సమావేశంలో వసంత, ఆర్డీవో మంగీలాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మెగా ప్రాజెక్టు పీవో పాషా, తహసీల్దార్లు పాల్గొన్నారు.

చిట్యాల : రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

చిట్యాల : రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం ఆయన చిట్యాల సివిల్ దవాఖానను సందర్శించారు. రికార్డులను పరిశీలించి, మెటర్నిటి, జనరల్ వార్డుల్లో తిరుగుతూ వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. సాధ్యమైనంత వరకు సీహెచ్‌సీలోనే వైద్య సేవలు అందించాలని సూచించారు. మూడు షిఫ్టుల్లో వైద్యుల వివరాలు దవాఖానలో ప్రదర్శించాలని ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. వైద్యుల కొరత తమ దృష్టికి వచ్చిందని నూతన డాక్టర్లను కేటాయిస్తామన్నారు. సీహెచ్‌సీలో ఎంఆర్ఐ, సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని రోగులు, స్థానికులు విన్నవించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎంపీడీవో రామకృష్ణ, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 13.6 మి.మీ వర్షపాతం

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 5 : జిల్లాలో గురువారం ఉదయం 8:30 గంటల వరకు 13.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహాముత్తారం మండలంలో 6 మి.మీ, మహదేవపూర్ 10.5, కాటారం 11, మల్హార్‌రావు 8.8, టేకుమట్ల 3.3, మొగుళ్లపల్లి 9, చిట్యాల 7.8, రేగొండలో 33, పలిమెల 38.8, భూపాలపల్లి మండలంలో 9 మిల్లీ మీటర్లు నమోదైనట్లు పేర్కొన్నారు.

కాళేశ్వరం వద్ద ఉప్పొంగిన గోదావరి

కాళేశ్వరం, సెప్టెంబర్ 5 : కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద గురువారం గోదావరి 8.19 లక్షల క్యూసెక్కులుగా పారుతున్నది. 11.50 మీటర్ల ఎత్తు దాటి లక్ష్మీ బరాజ్ వైపు పరుగులు తీస్తున్నది. గంటగంటకూ నదీ ప్రవాహం పెరుగుతుండడంతో అధికారులు అక్కడే ఉంటూ గస్తీ కాస్తున్నారు. సందర్శకులు, ప్రజలుకు ఎస్సై చక్రపాణి, పోలీస్‌లు అక్కడే ఉంటూ సూచనలు చేస్తున్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్పీ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 5 : ఈనెల 9వ తేదీ వరకు భారీవర్షాలు కురిసే అవకాశా